## చెరువు గట్టు దేవస్థానంలో
## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు




**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి స్వామి దేవస్థానం నందు సోమవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జేరి పోతుల భరత్ గౌడ్, , నల్ల వెంకన్న, పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, నల్ల వెంకన్న, పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 25 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



# ఏలేశ్వరం వెళ్లివద్దామా...
# శివయ్యను దర్శించుకుందాం..

- -కృష్ణమ్మ తీరాన కొలువైన ఏలేశ్వరుడు....
- -సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగానే..
- -త్రేతాయుగంలోనే దేవదేవేరులు వెలిసినట్లు ప్రతీతి..
- -అత్యద్భుత ప్రకృతి ఒడిలో ఒదిగి ఉన్న ఏలేశ్వరం కొండ
- -ఏటా రెండుసార్లు మాత్రమే లాంచీలు





**నిడమనూరు,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి)** : సజీవ సాక్ష్యంగా నీటి మధ్యలో మిగిలిన ఏలేశ్వరం గుట్టపైన కాత్యాయనీ సహిత మల్లికార్జునస్వామి ఆలయాలు.. సాగరం మధ్యలో కాకతీయుల నాటి చారిత్రక ఆలయం శాతవాహనులు, ఇక్ష్వాకుల ఆనవాళ్లకు నిలువెత్తు రూపం. ప్రాజెక్టులో మునిగిపోవడంతో పురావస్తుశాఖ తవ్వకాల్లో భాగంగా మ్యూజియాల్లో భద్రంగా చారిత్రక శాసనాలు, విగ్రహాలు నాగార్జునసాగర్ ఘనమైన గత చరిత్రకు సజీవ సాక్ష్యం.

**-సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగానే..**

ముంపు పరిధిలో ఉన్న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ కృష్ణా నది మధ్యలో ఏలేశ్వరంలో పురావస్తు శాఖ 1962లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టింది. అప్పటికే అక్కడ ఎన్నో చారిత్రకమైన ఆనవాళ్లు లభించడంతో ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తవ్వకాలు చేపట్టారు. చారిత్రక పూర్వ యుగం నుంచి క్రీస్తు శకం 18వ శతాబ్దం వరకు అనేక కాలాలు, రాజుల పాలనకు అద్దంపట్టే ఆనవాళ్లు ఇక్కడ లభించాయి. క్రీస్తు శకం 1వ శతాబ్దం శాతవాహనుల కాలంలో వాడిన అనేక రకాల పూసలు, గాజులు, టెర్రాకోటా రకానికి చెందిన స్త్రీ, పురుష ప్రతిమలు పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటపడ్డాయి. ఇక్కడ లభించిన పూసల్లో చెర్ట్, ఎగేట్, లాసిట్ లాజిలీ, కార్నేలియన్ వంటి అనేక రకాలకు చెందినవి ఉన్నాయి.

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలను
## పకడ్బందీగా నిర్వహించాలి



## ఎస్ఎల్ బిసి ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారు
## ప్రాణాలతో బయటకు రావాలి

**-రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి**



నిడమానూరు,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):నాగర్ కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన పై సోమవారం కొనసాగుతున్న సహాయక చర్యలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఆయనతో పాటు

## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్





**నడిగూడెం ,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ తో కలసి రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ ఐఏఎస్ సోమవారం పరిశీలించారు. హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి, డీఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, ఎంపీడీవో దాసరి సంజీవయ్య,హౌసింగ్ ఏఈ జె.మూర్తి, ఎంపీఓ విజయ్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

### పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

### రాష్ట్రంలోనే ఆదర్శంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ. సీతారామయ్య





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో 23వ జన్మదిన వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఫిబ్రవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు,రఘువర ప్రసాద్, హనుమారెడ్డి, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, వరప్రసాద్,భ్రమరాంబ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడటం అసాధ్యమనే ..








**నిడమనూరు, ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):**శ్రీశైలం ఎడమ గట్టు నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద ఎస్ఎల్బీసీ వద్ద సొరంగంలో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ఆపరేషన్ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం నాటికి మంత్రి జూపల్లి కృష్ణారావు రెస్క్యూ టీమ్ తో కలిసి 8 కిలోమీటర్లు ట్రైన్ ద్వారా వెళ్లి తదుపరి మరో 7 కిలోమీటర్లు కన్వేయర్ బెల్ట్ పై నడుస్తూ 13.5 కిలోమీటర్ల వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రెస్క్యూ టీమ్ ను మరింత బలోపేతం చేసేందుకు మంత్రి చర్యలు ఉండడంతో పలువురు అభినందిస్తున్నారు. సోమవారం ఉదయం మరోసారి రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, హైడ్రా కమిషన్ రంగనాథ్, ఉదయం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్, ఆర్మీ ఉన్నతాధికారులు తదితరులతో రిస్కు ఆపరేషన్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను మ్యాప్ ద్వారా అధికారులకు వివరిస్తూ మరింత పురోగతిని సాధించేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మంత్రి సూచించినట్టుగానే నూతన సాంకేతిక నిపుణతను, ఇతర పరికరాలను సోమవారం మరికొన్ని రెస్క్యూ టీమ్ బృందాలకు సమకూర్చారు.

**-ఢిల్లీ నుండి రాక్ హల్ మైనింగ్ బృందాలు...**

గతంలో ఉత్తర కాశీలో 2023 లో సొరంగం కూలిన ఘటనలో భాగస్వాములైన ప్రైవేటు టెక్నికల్ వ్యవస్థ సైతం ఆదివారం రాత్రి ఢిల్లీ నుండి ఎస్ఎల్బీసీ వద్దకు చేరుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో ఎలుక మాదిరిగా పాకుతూ చిన్న పరికరాలతో మట్టిని తొలగిస్తూ ముందుకు వెళ్లే నైపుణ్యం గల వారిని కూడా ఈ ఆపరేషన్లో భాగస్వాములు చేస్తున్నారు.


**-8మందిని కాపాడడం అసాధ్యమేనా..?**


ఎస్ఎల్ బిసి సొరంగంలో చిక్కిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం అసాధ్యమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని సురక్షితంగా కాపాడేందుకు గత మూడు రోజుల నుండి నిర్విరామంగా వివిధ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సత్ఫలితాలు రావడం లేదు. అందుకు ప్రధాన కారణం సొరంగంలో 13వ కిలోమీటర్ తర్వాత 14వ కిలోమీటర్ వరకు పెద్ద మొత్తంలో నీరు పారుతూ మట్టి కుప్పకూలిపోవడం వలన సహాయ చర్యలకు మరింత విఘాతం కలుగుతుంది. ఒక సందర్భంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ అసాధ్యం అయ్యేలా ఉందని.. రిస్కు అధికంగా ఉందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి సొరంగంలో ఇరుక్కుపోయిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం సాధ్యం కాదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తద్వారా బాధిత కుటుంబాలలో మరింత ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

**-బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం ఉందా???**

ఎస్ఎల్ బిసి సొరంగంలో గత మూడు రోజుల క్రితం ప్రమాదవశత్తు అక్కడే మట్టిలో ఇరుక్కుపోయిన ఎనిమిది మంది బాధిత కుటుంబ సభ్యులకు అసలు సమాచారం ఉందా లేదా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఉంటే జేపీ, రాబిన్ కంపెనీ యాజమాన్యంతో పాటు అధికారులు కూడా వారిని గోప్యంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారా ? అని సందేహాలు కలుగుతున్నాయి. ఇప్పటి వరకు బాధిత కుటుంబ సభ్యులు ఎవరు కూడా ఘటన సమీప ప్రదేశంలో కనిపించకపోవడం అందుకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎస్ఎల్బీసీ ప్రమాద స్థలానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణతో కలిసి చేరుకున్నారు.సొరంగంలో కేకలు అవాస్తవం.. ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కుపోయిన 8 మంది కేకలు అరుపులు వినిపిస్తున్నాయని ఒక టీవీ ఛానల్ ద్వారా ప్రచారం జరగడంతో గందరగోళం ఏర్పడింది.. ఆ టీవీ ఛానల్ ప్రచారం చేసిన దాంట్లో వాస్తవం లేదని స్థానిక అధికారాలు కొట్టి పారేస్తున్నారు.

## మేళ్లచెరువు జాతరకు వేళాయె....





**చింతలపాలెం మేళ్లచెరువు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. ఈ నెల 26 నుండి ఐదు రోజులు పాటు జరిగే బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరగనున్నాం ు. కొలిచిన వారికి కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయాలలో ఒకటి. ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు లింగేశ్వర స్వామి దక్షిణ కాశీగా ప్రసిద్ధి. ఈ ఆలయంలో స్వామి లింగాకారంలో కొలువై ఉన్నాడు. లక్షలాదిమంది పాల్గొనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

**శివలింగం నుంచి నీళ్లు**

వెయ్యి ఏండ్ల అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన ఈ శివ క్షేత్రం లో శివుడు అర్ధనారీశ్వర శివలింగ రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. ఇక్కడ శివలింగానికి ఒక ప్రత్యేకత ఉంది, ప్రతి పుష్కర కాలనికి ఒకసారి శివలింగం పెరుగుతూ ఉంటుంది. దీనికి సంబంధించిన ఆనవాళ్లు కూడా మనకు కనిపిస్తాయి, శివలింగా నికి ఐదు చోట్ల బొట్టు పెట్టినట్లు ఒక మార్కు ఉంటుంది. శివలింగం పెరుగుతున్న కొద్దీ ఆరో బొట్టు ఏర్పడుతుంది. వెనుక భాగంలో పార్వతి దేవి అమ్మవారి కురుల ఆనవాళ్లు కనిపిస్తాయి. అంతే కాకుండా శివలింగం పై భాగాన ఒక గుంటలా ఉం డి దాంట్లో నిరంతరం నీరు వస్తుంది. పూజారులు ఆ నీరుని ఎన్నిసార్లు తీసిన... మళ్లీ వెంటనే నీరు నిండిపోవడం మనకు కనిపిస్తుంది. ఎన్నిసార్లు నిం డినా ఒక్క చుక్క నీటి బొట్టు బయటికి రాకపోవడం ఇక్కడి ప్రత్యేకత. అందుకే ఇక్కడి స్వామివారిని దర్శించుకోవడం కోసం తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివస్తుంటారు.

**రంగ రంగ వైభవంగా ఎడ్ల పందాలు**

మేళ్లచెరువు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఎడ్ల పందాలు, ఇక్కడ జరిగే రాష్ట్రల స్థాయి ఎద్దుల పందాలకు తెలుగు రాష్ట్రాల్లోనే ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఎద్దుల పందాలు నిర్వహణకు కమిటీ నిర్వాహకులు ప్రత్యేకంగా కోర్టు నిర్మించి వివిధ రకాల సైజుల బండలను ఏర్పాటు చేశారు. ఈ ఎద్దుల పందాల్లో పాల్గొనడం కోసం ఎద్దులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి ద్విచక్ర వాహనాలు, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్, ట్రాక్టర్ లు వంటి విలువైన బహుమతులు అందజేస్తారు



**మీరు మెట్లు గొలిపే లైటింగ్ ప్రభలు**

మేళ్లచెరువు జాతరంటే ప్రత్యేకంగా మనం చెప్పుకోవాల్సింది లైటింగ్ ప్రభల గురించే, విద్యుత్ అలంకరణలతో ఏర్పాటు చేసే లైటింగ్ ప్రభలు మేళ్లచెరువు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ చూడనటువంటి లైటింగ్ ప్రభలు మేళ్లచెరువు జాతరలో మాత్రమే మనకు కనిపిస్తాయి. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేసే ఈ లైటింగ్ ప్రభలు చూడటానికి తెలంగాణ నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా భారీగా ప్రజలు తరలివస్తా రంటే అతిశయోక్తి కాదేమో. మహ శివరాత్రి పర్వదినం నాడు లైటింగ్ ప్రభల అ లంకరణలతో, భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగుతుంది.

**ప్రత్యేక ఏర్పాట్లు**

జాతర కొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు, తాగునీటి వసతి, చలువ పందిళ్లు, పార్కింగ్ స్థలాలు, క్రీడా ప్రాంగణ ాలు, బారీ కేడ్లు, శానిటేషన్, వైద్య శిబిరాలను అధికారులు ఏర్పాటు చేశారు. మేళ్లచెరువు జాతర నేపథ్యంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో 600 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొననుండగా, 60కు పైగా సిసి కెమెరాలు, డ్రోన్ ల ద్వారా నిరంతరం జాతర ప్రదేశాన్ని నిత్యం పరిశీలించనున్నా రు. ఐదు రోజులు పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ప్రాంతమంతా జనసంద్రంతో శివ నామ స్మరణతో మారుమోగిపోతుంది.

# ఎస్ఎల్ బిసి ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారు ప్రాణాలతో బయటకు రావాలి

**-రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ మంత్రి జానారెడ్డి**







**నిడమానూరు,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**నాగర్ కర్నూలు జిల్లా శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన పై సోమవారం కొనసాగుతున్న సహాయక చర్యలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జేవీ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సహాయక చర్యల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ సంఘటన విచారకరమన్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులను, ఉన్నతాధికారులను నిత్యం ఫోన్ ద్వారా వివరాలు సేకరిస్తూ పలు సూచనలు, సలహాలు అందిస్తూ సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశిస్తున్నారన్నారు. అధికార యంత్రాంగం, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ ఇతర బృందాలు చేపడుతున్న చర్యలు సాగుతున్నప్పటికీ సొరంగంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద మట్టి, నీటి ప్రవాహం పనులు ముందుకు సాగేందుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు.

**-కేటీఆర్ సంస్కారహీనమైన మాటలు..**

ఎస్ఎల్బీసీ సంఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని కేటీఆర్ సంస్కారహీనమైన మాటలు పలుకుతున్నాడని మంత్రి ఘాటుగా విమర్శించారు. మీ తండ్రి లాగా ఫామ్ హౌస్ లో పండుకునే నైజం మా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికి లేదని, గడిచిన 15 నెలల నుండి రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్న 24 గంటలు స్పందించే చురుకైన మహా నాయకుడు సీఎం అని గుర్తు చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం చెందిందని, కేసీఆర్ సొంత నియోజకవర్గ ప్రజలకు కూడా పట్టించుకోవడం లేదని, కేవలం ఫామ్ హౌస్ కి పరిమితమై, ప్రజా సమస్యల పై మాట్లాడే సోయి లేదని మండిపడ్డారు.

**-ప్రపంచ స్థాయిలో జరిగిన దుర్ఘటనలపై దృష్టి ..**

ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగ మార్గం ఎస్ఎల్బీసీ నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో దురదృష్టవశాత్తు గత మూడు రోజుల క్రితం దుర్ఘటన చోటు చేసుకుందని విచారం వ్యక్తం చేస్తూ.. ఇలాంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎక్కడ జరిగినా వాటిని ఏ విధంగా హ్యాండిల్ చేశారు, రిస్క్ ఆపరేషన్కు తీసుకున్న జాగ్రత్తలు, సహాయక చర్యలను ఎలా కొనసాగించాలని దాని పై అమెరికాలో ఉన్న ఆఫీస్ కంప్లీట్ తో కూడా చర్చలు జరుపుతున్నామని అన్నారు. గతంలో అనేక సంఘటనలు జరిగినప్పుడు వారం పది రోజుల పాటు కూడా సజీవంగా ఉన్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. అదే క్రమంలో ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కుపోయిన ఎనిమిది మందిని కూడా రక్షించేందుకు ప్రభుత్వం తరఫున సర్వశక్తులు వడ్డించి కాపాడేందుకు రెస్క్యూటీమ్స్ నిర్విరామంగా పని చేస్తున్నాయన్నారు.మీడియా కూడా వాస్తవాలను బయటికి తెలిపేలా సంయోగంతో ముందుకు వెళ్లాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమావేశాల్లో ఉన్నప్పటికీ కూడా ఇక్కడి సంఘటనలో నిత్యం ఆరాధిస్తూ.. తగిన సలహాలు ఇస్తున్నారన్నారు. నిత్యం మంత్రులను ఘటనా స్థలానికి వెళ్లి పర్యవేక్షించి సహాయక చర్యలు మరింత వేగం చేసేలా విభిన్న కోణాలలో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేసేలా ప్రభుత్వం తరఫున మంచి రోజులు మంత్రులు, ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారన్నారు. మరోసారి పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్ఎల్బీసీ పరిటాల చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట మాజీ మంత్రివర్యులు జానారెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, సాగర్ ఎమ్మెల్యే జై వీయర్ రెడ్డి , తదితరులున్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నల్ వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలు....

### అందరినీ సురక్షితంగా బయటికి తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్...



**దేవరకొండ, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి )** దోమలపెంట ఎస్ ఎల్ బి సి టన్నల్ -1 అంతర్భాగంలో జరిగిన ప్రమాద స్థలం వద్ద కొనసాగుతున్న సహాయ చర్యలను మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ సొరంగ మార్గాన్ని పరిశీలించారు.సంబంధిత అధికారులతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...టన్నెల్ అంతర్భంగంలో చిక్కిన ఎనిమి మంది సిబ్బందిని కాపాండుకు రక్షణ దళాలు ముమ్మరంగా సహాయ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ నైపుణ్యం కలిగిన రక్షణ దళాలు ఈ సహాయక చర్యలో భాగం కావడం వల్ల పరిస్థితి తీవ్రతను అతితక్కువ సమయంలోనే అధుపు చేశాయని తెలిపారు.రక్షణ దళాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతుకల్పిస్తుందని తెలిపారు.వీలైనంత తక్కువ సమయంలోనే ప్రమాదంలో చిక్కుకున్న బాధితులను రక్షిస్తామని తెలిపారు. చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటికి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాలు నాయక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## గుర్తుతెలియని లారీ ఢీకొని వ్యక్తి మృతి



**దామరచర్ల,ఫిబ్రవరి 24, ( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారు హర్యానా దాబా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని లారీ ఢీకొని శంకరశెట్టి వెంకట చంద్రశేఖర రావు (38 ) మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు,స్థానికుల వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ చెందిన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న మృతుడు చంద్రశేఖర రావు తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు వస్తుండగా, ఆంధ్ర నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న గుర్తుతెలియని కంటైనర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ చంద్రశేఖర్ బైకును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో కిందపడిపోగా అతనిపైనుండి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పి.హరినాథ్ తెలిపారు.

## కోడ్ అమల్లో ఉంది... శివరాత్రి అంటూ సాంస్కృతిక కార్యక్రమాలు అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు

**- వాడపల్లి ఇంచార్జ్ ఎస్ ఐ సి. హెచ్. వెంకటేశ్వర్లు**



**దామరచర్ల,ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి ):** జిల్లాలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శివరాత్రి పర్వదినం అంటూ ఎవరైనా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, రికార్డింగ్ డ్యాన్సులు, పాట కచేరీలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వాడపల్లి ఇంచార్జ్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరిం చారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది కృష్ణ పట్టి ప్రాంతాలలో పర్వదినాలను పురస్కరించుకొని రాజకీయ పార్టీల పేరిట పోటా పోటీగా డ్రామా లు, రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుంటుండటం ఆనవాయి తీగా వస్తుందని ప్రస్తుతం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున ్న నేపథ్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మహాశివరాత్రి సందర్భంగా వాడపల్లి లో డ్రామాలు నిర్వహిస్తున్నట్లుగా వాల్ పోస్టర్లు, ఫేస్బుక్, వాట్సప్ లలో కొందరు ప్రచారం చేస్తుండటం గమనార్హం.

## షోటో ఖాన్ కరాటే పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):** జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్ధులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. రంజిత తెలిపారు. మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ , పాఠశాల అధ్యాపక బంధం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండలో ఈనెల 23వ తేదీన జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నల్లగొ ండ ఆధ్వర్యంలో షోటో ఖాన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ కరాటే పోటీలు నిర్వహించారని,ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులైన సిహెచ్, జ్యోతిక, వర్షిని, ఎల్ అంజలి లు ప్రథమ స్థానంలో రాణించి బంగారు పతకాలు సాధించగా, సాత్విక, భావన, అక్షయ, రితిక లు ద్వితీయ స్థానంలో రాణించి వెండి పతకాలు, సర్టిఫికె ట్లు సాధించడం అభినందనీయమన్నారు. తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగా లలో ప్రతిభ కనబరచాలన్నారు. విద్యార్థినిలు కరాటే లో చక్కని ప్రతిభ కనబరి చేలా శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ బంటు రామారావును ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బంటు రామారావు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్వీ హై స్కూల్ విద్యార్థిని




**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని స్థానిక ఎస్వి హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న సిరికొండ శేషశ్రీ అండర్ 14 క్యాటగిరి కటా విభాగం, కుమిటే లలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. శనివారం హైదరాబాదులోని ఎల్బీనగర్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన శేషశ్రీ ని పాఠశాల ప్రిన్సిపల్ వల్లి పద్మ అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటుగా భవిష్యత్తులో తమను తాము రక్షించుకునేందుకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధించేలా ప్రోత్సహించిన మాస్టర్ వెంకటేష్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అభినందించారు.

## జిల్లా ఆర్యవైశ్యుల సంఘం పాధ్యక్షులు నియామకం



**నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:** జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని నడిగూడెం గ్రామానికి చెందిన మొరిశెట్టి వెంకట రమణారావు, బృందావనపురం గ్రామానికి చెందిన రేపాల పురుషోత్తం లను ఎన్నిక చేసినట్లు ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరావు తెలిపారు.సోమవారం కోదాడలో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందించారు.ఈ కార్యక్రమములో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నూనె నాగన్న పాల్గొన్నారు..

## నడిగూడెంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**నడిగూడెం ,ఫిబ్రవరి 24 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా 75 మంది తేమడ నమూనాలను సేకరించారు.ఎక్సరె మిషన్ ద్వారా క్షయ వ్యాధిని గుర్తిస్తామని డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరినాద్, సూపర్ వైజర్ లు కృష్ణమూర్తి, వెంకట నరసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్స్ సైదులు, మహేష్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, నడిగూడెం, బృందావనపురం, చాకిరాల, రామాపురం గ్రామాల ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువు గట్టు దేవస్థానంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి స్వామి దేవస్థానం నందు సోమవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, , నల్ల వెంకన్న, పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, నల్ల వెంకన్న, పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

**ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ జరగాలి**

**మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్**

**21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు**

**పరీక్షల సందర్భంగా 144 సెక్షన్ విధింపు**

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులకు సూచించారు. సోమవారం అయన తన చాంబర్లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగనున్నాయి. నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 28722 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 18666 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలు, 3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్లను పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ, మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ఫోన్ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, విద్యుత్, మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి



**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులను సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల ,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదుదారులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా వెంటనే పరిష్కారం అయ్యే వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని, పై స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఇదే విధంగా మండల, గ్రామస్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం చేసినట్లయితే జిల్లాలోని పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం 67 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ కు, జిల్లా అధికారులకు సమర్పించారు. ఈ సోమవారం వ్యక్తిగత అంశాలు, రెవెన్యూ, భూములకు సంబంధించిన అంశాలకు సంబంధించిన వాటిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లపై చర్చించాం

**నార్కట్ పల్లి,ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ):** ఈనెల 26వ తేదీ శివరాత్రి సందర్భంగా చెరువుగట్టు జరిగే ఏర్పాట్ల గురించి ఆలయ అధికారులతో చర్చించామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.



# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యం

**- నల్గొండ రీజియన్ పరిధిలో “136 ఈ బస్సులు”**

**- సిబ్బంది,కార్మికులకు ఆరోగ్య పరీక్షలు**

**- ఆర్టీసీ నల్గొండ రీజియన్ మేనేజర్ జానిరెడ్డి**



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 24, ( ప్రజాజ్యోతి ):**ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ సంస్థ లక్ష్యమని నల్గొండ ఆర్టీసీ రీజియన్ మేనేజర్ జానిరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలో పవర్ డ్రైవర్స్, కండక్టర్లు,సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన హాజరయ్యారు .ప్రయాణికులతో ఎలా మెలగాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆర్ ఎం జానీరెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆర్టీసీ సంస్థను అభివృద్ధి దిశలో ముందు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవతీసుకుంటున్నామన్నారు. త్వరలోనే నల్గొండ రీజన్ పరిధిలో 136 ఈ బస్సులు ( ఎలక్ట్రికల్) బస్సులు నడుస్తాయని తెలిపారు. నల్గొండ జిల్లాకు 72 ఈ బస్సులు,సూర్యాపేట జిల్లాకు 64 “ఈ బస్సులు” మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. నల్గొండ, సూర్యాపేటలో ఆర్టీసీ పరిధిలోని ఎలక్ట్రికల్ బస్సు ఛార్జింగ్ స్టేషన్లో ప్రారంభించిన వెంటనే నల్గొండ, సూర్యాపేట జిల్లా కేంద్రల నుంచి వివిధ ప్రాంతాలకు ఈ బస్సులు నడపనున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆర్టీసీ సిబ్బంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నామని ఆయన వివరించారు. డ్రైవర్ కండక్టర్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆరోగ్యంసంబంధించిన రిపోర్టు తెలుసుకొని మెడిసిన్ అందజేస్తారని ఆయన తెలిపారు. నల్గొండ రీజియన్ పరిధిలో ఏడు డిపోలలో 1750 మంది డ్రైవర్ కండక్టర్లు గ్యారేజ్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కోదాడ ఆర్టీసీ డిపో నుంచి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మట్టంపల్లి తదితర పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని అదేవిధంగా మిర్యాల డిపో నుంచి వాడపల్లి క్షేత్రశాల సోమప్ప దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, సీఐ భారతి బాయి ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలంటూ....!

**- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో డి ఆర్ ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రెస్ హౌసింగ్, ఆరోగ్య భద్రత, ప్రాథమిక సౌకర్యాల కల్పన కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పత్రికా స్వేచ్ఛను కాపాడే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని, జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలని, జర్నలిస్ట్ ల కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు జి. వెంకన్న, సీనియర్ నాయకులు ఖాజా హామీదొద్దీన్, జి. మహేష్, సాదాత్ అలీ, వరుణ, శేఖర్ రెడ్డి, ఇబ్రహీం, మంద సైదులు, జయరాజు, రాంప్రసాద్, నరేష్ పలువురు పాత్రికేయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.




# మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా కలకోటి కొండల్



**నిడమానూరు,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల మున్నూరుకాపు కుల సంఘాన్ని సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిడమనూరు మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా కలకోటి కొండల్, ఉపాధ్యాక్షుడిగా బండారు సైదయ్య, ప్రధాన కార్యదర్శిగా జల్లపెల్లి బాలకోటి, సహయ కార్యదర్శిగా కడెం తిరుపతి రావు, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి యాదగిరి. కోశాధికారిగా ఆవుల నరేందర్, గౌరవ అధ్యక్షుడిగా సుంకరి రాంబాబు, అదేవిధంగా మున్నూరుకాపు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కంచి సైదులు, మండల కార్యవర్గ సభ్యులుగా పసునూరి శ్రీను, అక్కిపెద్ద రామయ్య, బొమ్ము శ్రీను, కంచి శ్రీను, అక్కి శ్రీను, సంకూరి శంకర్,బత్తుల అశోక్, కందుకూరి అంజయ్య, సలాది నాగయ్యలు ,ఏకగ్రీవంగాఎన్నికైయ్యారు.

# దాచేపల్లి అంజయ్య సహకారంతో విద్యార్థులకు తీరిన నీటి కష్టాలు

**పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జ్ గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో గత ఏడాది నుండి బోర్ పనిచేయక నీటి కోసం పాఠశాల విద్యార్థులు ఇబ్బంది దుర్కొంటున్నారు.ఇట్టి పరిస్థితిని జే రాధ మేడమ్ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు, డాక్టర్ సుధీర్ కుమార్ కి వివరించగా , సోమా సందీప్ , బంగారు సుధాకర్, దాచేపల్లి అంజయ్య సహకారంతో 35 వేలతో బోరుని బాగు చేయించి నల్ల కనెక్షన్ ఇప్పించారు. సహాయం అందించిన వారికి, పాఠశాల ఉపాధ్యాయులు ప్రదీప్ ,సునీత, షబానా మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు



# బోడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**- భక్తి భావాన్ని అలవర్చుకోవాలి**

**- నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**





**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):**ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరి (సాగర్) మండలంలోని జాల్ తండాలో గిరిజనుల ఆహ్వానం మేరకు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాబొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి భక్తి భావంతో ఉండాలని అన్నారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి ని తండా గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మెగావత్ ముని నాయక్ (ఆస్ట్రేలియా), తాజా మాజీ సర్పంచ్ స్వామి నాయక్, మాజీ సర్పంచ్ పంతులు నాయక్, స్వామి బావోజీ, చందంపేట మాజీ యం.పి.పి సుబ్బు నాయక్, రాములు నాయక్, జటావత్ శ్రావణ్ కుమార్ నాయక్, నరేష్ నాయక్, ప్రకాష్ నాయక్, డాక్టర్ నాగేష్, విజయ్ నాయక్, శ్రీను చౌహాన్, జగన్ మోహన్ రెడ్డి, రాజేష్ నాయక్, అశోక్ పవర్, నిమా నాయక్, తండ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువ జీవవైవిధ్య సదస్సులో పాల్గొన్న నల్లగొండ జిల్లా వాసి

**- అభినందించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



**నల్గొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించిన జాతీయ యువ జీవవైవిధ్య సదస్సులో నల్గొండ పట్టణ వాసి మహ్మద్ ఫిరోజ్ జీషాన్ పాల్గొన్నారు. దేశం లోని అన్ని రాష్ట్రాల నుండి 70 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ సమావేశం ఈ నెల 20 నుండి 22 వరకు మూడు రోజులు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ జీషాన్ పాల్గొన్నారు. అయన జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుండి ఎం.టెక్ (పర్యావరణ ఇంజనీర్) డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్బి పట్టా పొందారు. ప్రస్తుతం ఆయన హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీ నాధమ్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు కార్యదర్శి కాళీచరణ్, ఎస్. కైహర్తడే అతనికి ఉత్తమ అవార్డును అందచేసి ప్రశంసించారు.

# రామాపురం గ్రామంలో కుక్కల సైర్య వివాహారం



**నడిగూడెం,పిబ్రవరి 24, ప్రజా జ్యోతి:**మండలం లోని రామాపురం గ్రామం లో కుక్కలు సైర్య వివాహారం చేస్తున్నాయి సోమవారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల కు వెళ్తున్న విద్యార్థినిపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడి లో విద్యార్థినికి గాయాలు కావడం తో తల్లిదండ్రులు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. గ్రామాల్లో కుక్కలను నివరించా లని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాత్రి ఉదయం మనే తేడా లేకుండా కుక్కలు దాడి చేస్తున్నడం తో ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో కుక్కల ను నివారించలేని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈనెల 25నుంచి 27వరకు శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### - 26న రాత్రి 7గంటలకు కళ్యాణోత్సవం



**నాంపల్లి,ఫిబ్రవరి,24 (ప్రజా జ్యోతి)**:మండల కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఉత్సవాలు, కళ్యాణము ఈ నెల 25నుంచి 27వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవాలయ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈనెల 25న స్వామివారి సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచకం, అఖండ దీపారాధన, ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, 26న సుప్రభాతము,పథకావిష్కరణ, సామూహిక రుద్ర హెూమం , పూర్ణాహుతి,రాత్రి 7గంటల సమయంలో వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారికి అభిషేకం జరుగును. 27న పూజలు అర్చనలు, తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద కార్యక్రమం స్వామివారి ఊరేగింపు ఉత్సవములు వైభవంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రచురణ కర్త, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్సవములు తిలకించాలని కోరారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలి


### - తహసిల్దార్ హరిబాబు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ( ప్రజాజ్యోతి ):-** ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగు పరచడానికి చౌకధరల దుకాణదారులు సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన దుకాణాల డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణంలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేయాలని కోరారు. తూకం వెయింగ్ మిషన్లతోనే వేయాలని సలహా ఇచ్చారు. దుకాణాలను అధీకృత అధికారితో రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. దుకాణాలను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులు తనిఖీలు జరిపే సమయంలో సహకరించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఠాకూర్ రామకృష్ణలున్నారు.

## ఏబీవీపీ ఎంజియూ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రాగిఫణి హనుమాన్, మోహన్ సాయి





**నల్గొండ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**
బీవీపీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నక్కల జానారెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రాగి ఫణి హనుమాన్, మోహన్ సాయిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కిరాణ సరుకుల సరఫరా ఆర్డర్ ను రద్దుచేసి కొత్తగా టెండర్లు వేయాలి

## జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు డిఆర్ఓ కు వినతి

**నల్గొండ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ కు సంబంధించి కిరాణ సరుకుల సరఫరా ఆర్డర్ ను రద్దుచేసి కొత్తగా టెండర్లు వేయాలి జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు డిమాండ్ చేశారు. సరుకుల సరఫరా ఆర్డర్లు రద్దుచేసి కొత్త టెండర్లను వేయాలని కోరుతూ సోమవారం ఇంచార్జ్ డిఆర్ఓ అశోక్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపిసి చైర్మన్ నల్గొండ ఆధ్వర్యంలో విద్యాశాఖకు అమోదించబడిన టెండర్ ను ఇతర డిపార్ట్మెంట్ లకు కూడా టెండర్ పిలువకుండా చట్ట విరుద్ధంగా గురుకులు పాఠశాలలకు, సంక్షేమ వసతి గృహాలకు సరుకులను సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. కిరాణం సరుకులు సరఫరా చేయడానికి ఎలాంటి టెండర్ లేకుండానే హక ఏజెన్సీకి అప్పగించారని పేర్కొన్నారు.డీపీసీ కమిటీ కొనుగోలు పరిది కంటే ఎక్కువ పరిదిలో ఒకే సంస్తకి కట్టబెట్టారని తెలిపారు.ప్రతి గురుకుల పాఠశాలలకు సంక్షేమ వసతి గృహాలకు చెల్లించ వలసిన ఒక్క రూపాయి కూడా ఈఎండి ని కట్టకుండా డిపిసి కమిటీ ఒక సంస్థకి కట్టపెట్టడం ఏంటని ప్రశ్నించారు.కొన్ని వసతి గృహాలలో సరుకులు సరఫరా చేయకుండా బిల్లుల రూపంలో సర్దుబాటు చేస్తూన్నారని, ప్రతి నెల సరఫరా చేయవలసిన సరుకులను దాదాపు 3, 4 నెలలకు సరిపోను ఒకే నెలలో సరుకులు దిగుమతి చేస్తున్నారని ఆరోపించారు. విషయంపై సంబంధిత అదికారులను అడగగా సరుకులు మళ్ళీ మళ్ళీ రావు అని సమాదనం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సరుకులు ఎక్కువ రోజులు నిలువ ఉండడం తో పురుగులు పట్టే అవకాశం ఉందని, ఈఎండి కట్టించక పోవడం తో ప్రభుత్వానికి ఆర్ధికంగా తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. అగ్రిమెంట్ చేయించుకున్న సంస్థ కాకుండా 3వ వ్యక్తి ఒక్కరే జిల్లా మొత్తం సరుకులు సప్లయ్ చస్తున్నారని, దీంతో ప్రతి నెల కోట్ల రూపాయల్లో లావాదేవీలు జరుగుతున్నాయని ఈఎండి లేకుండా ప్రభుత్వం పేరు చూపిస్తూ ప్రైవేటు వ్యక్తి సరుకులను సరఫరా చేస్తూ ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గుత్తేదారులపై డీపీసీ కమిటీ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సరుకుల సరఫరా ఆర్డర్ ను రద్దుచేసి కొత్తగా టెండర్లు వేయాలని డిమాండ్ చేశారు.

# అంతర్రాష్ట్ర దొంగలైన దంపతుల అరెస్ట్

## -97.9 గ్రాముల బంగారం,50వేల నగదు,సెల్ పోన్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కు చెందిన అంతర్రాష్ట్ర దొంగలైన దంపతులు వేముల కోటేష్,మాతంగి కృష్ణవేణి లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 97.9 గ్రాముల బంగారం, 50 వేల నగదు,సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ పి. నాగార్జున, రూరల్ సీఐ కె వీరబాబులు తెలిపారు. సోమవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. 2010 నుండి మిర్యాలగూడ పట్టణానికి చెందిన కోటేష్ కృష్ణవేణి దంపతులు దొంగతనాలు చేయడం ప్రారంభించారని, పగలంతా రిక్కీ నిర్వహించి రాత్రి సమయంలో ఇళ్లను దోచేయటం వీరి అలవాటుగా మారిందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ పోలీస్ స్టేషన్లో నిందితులపై 37 కేసులు నమోదైనట్లు తెలిపారు. 2024 మార్చి నెలలో వీరిని పలు కేసుల్లో కోర్టులో రిమాండ్ చేయగా, జులై నెలలో బయటికి వచ్చిన వీరు వివిధ ప్రాంతాలలో కూలి పనులు చేస్తూ బస్సుల్లో రైళ్లులో తిరుగుతూ పలుచోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సోమవారం నగరంలో కూడా దొంగతనం చేసేందుకు వచ్చారని, పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి పారిపోతుండగా పట్టుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద బంగారాన్ని సెల్ఫోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టు కు రిమాండ్ చేసినట్టు తెలిపారు. కేసును చేకచ కింద చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి నాగార్జున రూరల్ సీఐ కె వీరబాబు, ఎస్ఐ రాంబాబు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు,పిసి లు రామకృష్ణ, ఎండి అక్బర్ లను మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# బీసీ కులగణన ను సద్వినియోగం చేసుకోవాలి

## - బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మి



**భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా,సోమవారం 24.02.2025 బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీభువనగిరి మున్సిపల్ కార్యాలయం లో బీసీ కులగణన గురించి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్య క్రమంలో సిపిఓ, భువనగిరి మున్సిపల్ కమిషనర్, డిబిసిడిఓ, యాదాద్రిహాజరు అయినారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సూపర్వైజర్లు ఎన్యూమ రేటర్లకు,బీసీ సోషల్ ఎకానమీ రీసర్వే లో సర్వే చేయగలరని విధి విధానాలను క్లుప్తంగా బాల లక్ష్మి తెలిపారు. ఈ సర్వేలో,అవలంబించ వలసిన విధానాలు మరియు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. నాలుగు రోజుల లోపు అనగా 28.02.2025 తేదీ వరకు మిగిలిన సర్వేలో పాల్గొనని మిగిలిన కుటుంబా లను సర్వేలో పాల్గొని వారి యొక్క వివరములు తీసుకోవా ల్సిందిగా కోరినారు. సర్వేను నాలుగు,రోజుల్లోపు పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం మరల 28.02. 2025 వరకు అవకాశం ఇచ్చిందన్నారు.ఎన్యూ మరేటర్ల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల యొక్క ఆర్థిక పరిస్థితులు వారి యొక్క జీవన విధానం గురించి క్లుప్తంగా తెలుసుకో వాల న్నారు.సర్వేని ప్రభుత్వం 100% పూర్తిగా చేయగలరని అన్నారు.తేదీ 28.02.2025 లోపు సర్వేలో మిగిలిన ప్రతి కుటుం బాన్ని పాల్గొనేలా చైతన్య పర్చగలరని డాటా ను మున్సిపల్ మండల పరిధిలో 28.02.2025 లోపు పంపాలని ఆదేశించారు.ఈ సర్వేలో పాల్గొనే వారికి మరల పాల్గొనేలాగా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగపర్చుకోగలరని తెలిపారు.ప్రభుత్వ మొదటి విడతగా చేసిన సర్వేలో ఇంకా మిగిలిన కుటుంబాలకు రెండో విడతగా,మరొక అవకాశం 16.02.2025 తేదీ నుండి 28 .02.2025 తేది వరకు ఈ అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు.



## బిజెపి జిల్లా అధ్యక్షురాలు కలిసిన బిజెపి మండల నాయకులు...



**మోతె ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి ):**సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిని కలిసిన వారిలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక



**చౌటుప్పల్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )**చిన్న కొండూరు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం చిన్న కొండూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగాబిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొని కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న కొండూరు బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ శాఖను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీమ కండ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలకృష్ణ, అధ్యక్షులుగా చింతపల్లి వెంకట్ రెడ్డి, మేకల శ్రీశైలం, కోశాధికారిగా బక్క స్వామి, సహాయ కార్యదర్శిగా చెక్క యాదయ్య, చంద్రయ్య,ఆర్గనైజర్ సెక్రెటరీగా గారిశే సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, చిన్న కొండూరు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం అమరురాలైన అనితకు ఘనమైన నివాళి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన అన్యం అనిత గత 14 సంవత్సరాల క్రితం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి అనిత 14వ వర్ధంతి సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు రామ లక్ష్మిపురం గ్రామంలో అనితకు ఘనమైన నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అనితను గుర్తు చేసుకుంటూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి అనిత స్మృతులు స్మరించుకుంటూ ఆమె త్యాగ ఫలితం ఈరోజు తెలంగాణ ప్రజలు రైతులు విద్యార్థినీ విద్యార్థులు సుభిక్షంగా సురక్షంగా జీవిస్తున్నారని స్మరించుకుంటూ ఆమెకు జోహార్లు అర్పిస్తూ కొనియాడటం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియరునాయకులు అన్యం నరసింహారెడ్డి సంజీవరెడ్డి రాములు వారితల్లిగారు రామ సీతమ్మ ,మాధవరెడ్డి సైదిరెడ్డి శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం


# - కల్తీ మద్యమా.!...పక్కా ప్లానా..?

### - మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీసులకు భార్య ఫిర్యాదు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24,( ప్రజాజ్యోతి ):** రాత్రి మద్యం సేవించిన మిత్రులలో రక్తపు వాంతులతో ఒకరు మృతి చెందగా... మరొకరు కొన ఊపిరి తో పట్టణం లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనుమానాస్పద సంఘటన మిర్యాలగూడ పట్టణంలో సోమవారం వెలుగు చూసింది.... భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ భార్య వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని వినోబా నగర్ కు చెందిన కోడి రెక్క సంపత్ కుమార్ (32) ప్రైవేట్ సంస్థలో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ గా పని చేస్తుంటాడు. ఆదివారం రాత్రి అతని మిత్రులైన ఆర్ఎంపీ డాక్టర్ అయిన ఎండి గౌస్ అలీ, రెడ్డి మాస్ యశ్వంత్, గురజాల బాలరాజు, పొదిళ్ల అన్వేష్ లు కలిసి ముత్తిరెడ్డి కుంటలోని ఓ బెల్ట్ షాపులో మద్యం సేవించినట్టు తెలిపారు.



అనంతరం కోడి రెక్క సంపత్, గౌస్ అలీలు అర్ధరాత్రి విపరీతంగా రక్తపు వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు తొలుత మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి,ఆపైన మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రి లలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ కోడి రెక్క సంపత్ మృతి చెందగా, గౌస్ అలి అపోలో ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. కాగా సంపత్ కుమార్ మృతి పై భార్య రమ్య పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన భర్త తాగింది కల్తీ మద్యం అయి ఉండవచ్చు అని, లేదా ఎవరైనా పథకం ప్రకారం వారిపై ఏదైనా చేసి ఉండవచ్చు అని అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా కమిటీ

### జిల్లా అదరపు కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన జిల్లా కమిటీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్,కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు అదనపు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి అనంతరం మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని అలాగే ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.జర్నలిస్టుల పైన రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతున్నాయని జర్నలిస్టుల పై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వమే రివ్యూ పిటిషన్ వేసి వాదనలు వినిపించి అనుకూలమైన తీర్పు వచ్చే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మహిళా వర్కింగ్ జర్నలిస్టులకు భద్రతతో కూడిన సౌకర్యం కల్పించాలని తెలిపారు.అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు.చిన్న,మధ్య తరహా పత్రికలను మీడియా ఎం ప్యానెల్ లిస్టు లో చేర్చి,అందులో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టర్లకు వినతి పత్రం ఇచ్చామని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి జర్నలిస్ట్ కు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాయిని శ్రీనివాస్,అక్రిడేషన్ కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య,జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు లింగాల సాయి గౌడ్,ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నందిపాటి సైదులు,కోశాధికారి వేల్పుల ప్రవీణ్,రెడ్డి బిక్షం రూథర్,కృష్ణమూర్తి,పరమేష్,పుట్ట రాంబాబు,గూడపూరి ప్రభాకర్,షేక్ ఆసిఫ్,వల్దాస శంకర్,భాస్కర్,సురేష్కంచర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా శ్రీ చైతన్య పాఠనాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**సూర్యాపేట పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మరియు తల్లి దండ్రులకు సోమవారం ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా సూర్యాపేట.ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏ ఎస్ ఐ.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యా సంవత్సరంలో విద్యతో పాటు వికాసానికి దోహద పడతాయని శారీరక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తుందని వారు అన్నారు ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు మానసిక శారీరిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలల్లో గెలుపొందిన తల్లిదండ్రలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీ విద్య,డి.జి.యం. సుధాకర్,ఆర్ ఐ సుజిత.పీ ప్రైమరి కో ఆర్డినేటర్ మహేశ్వరి,ఇన్ చార్జ్ శ్రీదేవి,జోనల్ పి.ఇ.టి ఉపేందర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఫ్లోరైడ్ ను తరిమికొట్టిన చరిత్ర కేసీఆర్ ది

**- మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి మంచినీరు ఇచ్చాం**

**- ప్రజలు మళ్లీ కారు..**

**కేసీఆర్ ఏ కావాలంటుర్రు**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )** దశబ్దలుగా మునుగోడు ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ భూతాన్ని మిషన్ భగీరథతో తరిమికొట్టిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దాని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం చౌటుప్పల్ పీబి గార్డెన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడా రు.... కృష్ణాజిల్లాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకు పోతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కృష్ణా బోర్డు నోరు మెదపడం లేదన్నారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీళ్లు అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ ఆయాంలో చౌటుప్పల్ పైలన్ ఏర్పాటు చేసుకుని మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి మంచినీరు అందించమనా న్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో వ్యాప్తంగా మంచి మంచినీటి సమస్య నెలకొంది అన్నారు. మంచినీటి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పనిచేయడం లేదని ఆరోపించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి మీద ఉన్న ధ్యాస ప్రజల మీద లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కారు కెసిఆర్ ఏ కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పెద్దింటి బుచ్చిరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్, ఢిల్లీ మాధవరెడ్డి, ఉడుగు మల్లేష్, నరేందర్, మున్నా, అత్తర్ పాషా, బోమిరెడ్డి వెంకట్ రెడ్డి, సూరకంటి రాంరెడ్డి ఆల్మసిపేట కృష్ణయ్య, దయాకర్ చారి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరించిన.. ఏసీపి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి )** మహాశివరాత్రి పురస్కరించుకొని దేవలమ్మ నాగారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో నూతనంగా నిర్వహిస్తున్న శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రలను చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ మన్మధ కుమార్, ఎస్సైలు యాదవ రెడ్డి, యాదగిరి, శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా, ఈశ్వర్, ఉపేందర్ చారి, బొమ్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# విల్లోవుడ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు...



**దేవరకొండ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి )** ప్రముఖ పురుగు మందుల కంపెనీ అయిన విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ వారి పెద్దవూర మండలం ఈదులగూడెం గ్రామంలొ రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో ఇండియా 2 డెవలప్మెంట్ మేనేజర్ అయిన పొన్నం సురేష్ వరి పంటలో వచ్చె తెగుళ్లను ఎలా అరికట్టాలి అనే అంశాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు మరియు రీజినల్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వరిలో వచ్చె కాండం తొలుచు పురుగు ను ఎలా అరికట్టాలొ రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధనలక్ష్మి ట్రేడర్స్ పెద్దవూర రావుల సైదులు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ కరుణ్ కుమార్ , సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీకాంత్ ,మార్కెట్ రిప్రెజెంటేటివ్ టేకులపల్లి వెంకటేష్, రవీందర్,హనుమంతు మరియు ,మరియు పరిసర ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు..

# తెలుగు రాష్ట్రాలలో డాక్టర్ గుంటి పిచ్చయ్య కళాపోషణ గణనీయమైనది

**- పాడుతా తీయగా యాక్టర్ డాక్టర్ రాజబాబు**



**మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్ నందు కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం పాటల పోటీలు నిర్వహణ స్పందన నాట్య కళా మండలి ఆధ్వర్యంలో అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య రెండు తెలుగు రాష్ట్రాలలో కళా రంగానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మరియు సామాజిక సాంస్కృతిక కళా రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు .అదేవిధంగా నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్నారనీ సమాజ సేవలు అందిస్తూ పలువురి ప్రశంసలు అందుకున్నారు . ఈ సందర్భంగా డాక్టర్ గుంటి పిచ్చయ్య ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో ఇంత గొప్ప కళాపోషకులు ఉన్నందు కు మనందరికీ గర్వకారణము అని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని సామాజిక సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించి సమసమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను కళాపోషకులు సాహితి మిత్రులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రాలన్నీ తమిళనాడు వైపేనా?

ఒక రాష్ట్రం మరో రాష్ట్రానికి ఆదర్శం అవ్వటం ఇప్పుడున్న పోటీ రాజకీయాల్లో అంత సులువు కాదు. దేశవిదేశీ పెట్టుబడులను ఆకర్షించటంలో రాష్ట్రాల మధ్య పోటీ ఇంతా అంతా అని చెప్పలేం. గతం తాలూకు ఘనతల గురించి చెప్పుకునేటప్పుడు కూడా ఒకమెట్టు పైనే ఉండేట్లుగా ప్రతి రాష్ట్రమూ ప్రయత్నిస్తుంది. ఇక తమ గడ్డ మీద వ్యాపార అనుకూలతల గురించి, వాటిని అద్భుతంగా ప్రోత్సహించే తమ ప్రభుత్వ విధానాల గురించి ఏ రాష్ట్రమైనా సొంత గొప్పలు చెప్పుకుంటుందే తప్ప మరో రాష్ట్రంపై ప్రశంసా ప్రవచనాలు పలకదు. ఇదంతా ఆరోగ్యకరమైన పోటీనే అనుకుందాం! ప్రచారంలో ముందుండి పెట్టుబడులను ఆకర్షించటం సహజమే అనుకుందాం! కానీ దీనికి భిన్నంగా ఒక రాష్ట్రం ఇప్పుడు అందరికీ ఆదర్శప్రాయమైపోయింది. ఇటీవల అందరూ ఆ రాష్ట్రం వైపే చూస్తున్నారు. దాన్నే అనుకరించాలని ప్రయత్నిస్తున్నారు.





విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంపై 100 ఏళ్ల క్రితమే ఒక చరిత్ర సృష్టించిన తమిళనాడు ఇప్పటికీ ఏదోరకంగా ఆ ఒరవడిని కొనసాగిస్తూనే ఉంది. పెద్ద రాష్ట్రాల్లో ఎక్కడాలేని విధంగా దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి 69 శాతం రిజర్వేషన్లను (బీసీ%-%30 శాతం, ఎంబీసీ%-%20 శాతం, ఎస్సీ%-%18శాతం, ఎస్టీ%-%1శాతం) అమలుపరుస్తూ ఉండటమే దీనికి నిదర్శం. ఆ అంకెలకు దగ్గరగా ఉండాలనే రాష్ట్రాలకు ఇప్పుడు తమిళనాడు ఆదర్శంగా మారింది. ఎక్కువ శాతం రిజర్వేషన్లను అమలుపరచటమే కాకుండా వాటిని సర్వోన్నత న్యాయస్థానం సమీక్షకు దూరంగా.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టించటంలో కూడా తమిళనాడు సఫలమైంది. మరాఠాలకు రిజర్వేషన్లను (విద్య%-%12 శాతం, ఉద్యోగాలు%-%13శాతం) కల్పించటానికి మహారాష్ట్ర చేసిన ప్రయత్నాలకూ, 2023లో కులగణన జరిపి బిహార్ చేపట్టిన చర్యలకూ తమిళ రిజర్వేషన్లే ప్రేరణ. కులగణనకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, వందల కోట్లు ఖర్చుపెట్టి, కులాల జనాభాతో పాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక వివరాలు సేకరించిన అనంతరం రిజర్వేషన్లను (65శాతం) పెంచుతూ బిహార్లో చట్టం చేసినా హైకోర్టు కొట్టివేసింది. సుప్రీంకోర్టుకు ఎక్కినా ఊరట దక్కలేదు. ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10శాతం రిజర్వేషన్లతో.. సుప్రీంకోర్టు గతంలో నిర్దేశించిన 50శాతం రిజర్వేషన్ల పరిమితికి అడ్డంకి తొలగిపోయిందనే వాదనకూ ఆమోదం లభించలేదు. రిజర్వేషన్లు 50 శాతానికి మించి పెంచటానికి చాలా రాష్ట్రాల్లో చేసిన ప్రయత్నాలకు ఏదో ఒక స్థాయిలో న్యాయస్థానాలు నిలువరించాయి. మహారాష్ట్ర, బిహార్తో పాటు రాజస్థాన్, హర్యాణ, జార?ండ్, ఛత్తీస్గఢ్లు ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాయి. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు కల్పించిన రక్షణతో ఈశాన్య రాష్ట్రాలు మాత్రం 50 శాతానికి మించి రిజర్వేషన్లను పెంచుకోగలిగాయి.

1992లో ఇచ్చిన మండల్ తీర్పును సుప్రీంకోర్టు పునఃసమీక్షించనంత వరకూ రిజర్వేషన్లను 50 శాతాన్ని దాటించటం సాధ్యం కాదు. 69 శాతం రిజర్వేషన్ల పరిరక్షణకు తమిళనాడు ప్రభుత్వం 1994లో తీసుకువచ్చిన చట్టాన్ని రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్లో పెట్టటం ఆనాటి రాజకీయ పరిస్థితుల్లో మాత్రమే సాధ్యమైంది. పీవీ నరసింహారావు నేతృత్వంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడి ఉంది. 1991 ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీచేసి 39 లోక్సభ స్థానాల్లోనూ గెలిచాయి. అదొక అసాధారణ రాజకీయ సన్నివేశం. అందుకే తమిళనాడు ఒత్తిడి ఫలించింది. ఆ తర్వాత అలాంటి ఒత్తిడి కేంద్రానికి ఎదురుకాలేదు. బిహార్లో నితీశ్కుమార్ ప్రభుత్వం కూడా 65 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తీసుకొచ్చిన చట్టాలను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టించలేకపోయింది. ఇక 9వ షెడ్యూల్లో పెట్టినంత మాత్రాన సుప్రీంకోర్టు నుంచి రక్షణ ఉంటుందని చెప్పటానికి వీల్లేదు. 2007లో ఇచ్చిన తీర్పులోనే సుప్రీంకోర్టు ఆ విషయాన్ని స్పష్టంచేసింది. రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి విరుద్ధంగా ఉన్న చట్టాలను 9వ షెడ్యూల్లో పెట్టినప్పటికీ న్యాయసమీక్ష నుంచి మినహాయింపు లభించదని తేల్చి చెప్పింది. ఆ తీర్పు తర్వాత తమిళనాడు రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్ ఇంకా సుప్రీంకోర్టులో పెండింగులోనే ఉంది. అందుకే తమిళనాడు రిజర్వేషన్లపై వివాదాన్ని ముగిసిన అధ్యాయంగానూ భావించలేం.

# ఏలేశ్వరం వెళ్లివద్దామా...
# శివయ్య ను దర్శించుకుందాం..

**-కృష్ణమ్మ తీరాన కొలువైన ఏలేశ్వరుడు....**

**-సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగానే..**

**-త్రేతాయుగంలోనే దేవదేవేరులు వెలిసినట్లు ప్రతీతి.**

**-అత్యద్భుత ప్రకృతి ఒడిలో ఒదిగి ఉన్న ఏలేశ్వరం కొండ**

**-ఏటా రెండుసార్లు మాత్రమే లాంచీలు**

**నిడమనూరు,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి) :** సజీవ సాక్ష్యంగా నీటి మధ్యలో మిగిలిన ఏలేశ్వరం గుట్టపైన కాత్యాయనీ సహిత మల్లికార్జునస్వామి ఆలయాలు.. సాగరం మధ్యలో కాకతీయుల నాటి చారిత్రక ఆలయం శాతవాహనులు, ఇక్ష్వాకుల ఆనవాళ్లకు నిలువెత్తు రూపం. ప్రాజెక్టులో మునిగిపోవడంతో పురావస్తుశాఖ తవ్వకాల్లో భాగంగా మ్యూజియాల్లో భద్రంగా చారిత్రక శాసనాలు, విగ్రహాలు నాగార్జునసాగర్ ఘనమైన గత చరిత్రకు సజీవ సాక్ష్యం.

**-సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగానే..**

ముంపు పరిధిలో ఉన్న నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ కృష్ణా నది మధ్యలో ఏలేశ్వరంలో పురావస్తు శాఖ 1962లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టింది. అప్పటికే అక్కడ ఎన్నో చారిత్రకమైన ఆనవాళ్లు లభించడంతో ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తవ్వకాలు చేపట్టారు. చారిత్రక పూర్వ యుగం నుంచి క్రీస్తు శకం 18వ శతాబ్దం వరకు అనేక కాలాలు, రాజుల పాలనకు అద్దంపట్టే ఆనవాళ్లు ఇక్కడ లభించాయి. క్రీస్తు శకం 1వ శతాబ్దం శాతవాహనుల కాలంలో వాడిన అనేక రకాల పూసలు, గాజులు, టెర్రాకోటా రకానికి చెందిన స్త్రీ, పురుష ప్రతిమలు పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటపడ్డాయి. ఇక్కడ లభించిన పూసల్లో చెర్ట్, ఎగేట్, లాసిట్ లాజిలీ, కార్నేలియన్ వంటి అనేక రకాలకు చెందినవి ఉన్నాయి.ఆ కాలం నాటి వివిధ రకాల ఆటబొమ్మలు సైతం ఏలేశ్వరం తవ్వకాల్లో లభించగా.. అవన్నీ ఇప్పటికీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్లు సహా హైదరాబాద్, సాగర్ మ్యూజియాల్లోనూ భద్రంగా ఉన్నాయి. 3, 4 శతాబ్దాల కాలంలో పరిపాలన చేపట్టిన ఇక్ష్వాకులు విజయపురిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన సంగతి తెలిసిందే. ఈ విజయపురితోపాటు అంతకు ముందే శ్రీపర్వతంపై శాతవాహనుల కాలంలో నాగార్జునుడు స్థాపించిన బౌద్ధ విశ్వవిద్యాలయం సైతం ఏలేశ్వరానికి అతి సమీపంలోనే ఉండేది. ఇందుకు సంబంధించిన ఆనవాళ్లతోపాటు.. వేలాది రకాల నాపరాతి దేవతా విగ్రహాలు ఇక్కడ లభించాయి. కాకతీయుల కాలంలో గణపతిదేవుడి వంటి ఎందరో మహారాజులు ఏలేశ్వర దేవాలయం గురించి వేయించిన శాసనాలు సైతం ఇక్కడి తవ్వకాల్లోనే వెలుగు చూశాయి. విష్ణు కుండీనులు, పశ్చిమ చాళుక్యులు, కందూరు చోళుల కాలానికి చెందిన శాసనాలు సైతం లభించాయి. పురావస్తు శాఖ రికార్డుల్లోనూ అవి భద్రపరచబడ్డాయి. నల్లగొండ జిల్లాలోనే అత్యధికంగా చారిత్రక ఆనవాళ్లు వెలుగు చూసిన ప్రాంతంగా ఏలేశ్వరం ఖ్యాతిగాంచింది.

**-త్రేతాయుగంలోనే దేవదేవేరులు వెలిసినట్లు ప్రతీతి..**

ఘనమైన చారిత్రక ఆనవాళ్లకు మాత్రమే కాదు.. అంతకంటే ఎక్కువ ఆధ్యాత్మిక నేపథ్యం సైతం ఇక్కడి ఏలేశ్వరం గుట్టపై ఉన్న ఆలయాల వెనుక దాగి ఉంది. 1962 ముంపునకు ముందు ప్రతి ఏటా తొలి ఏకాదశి, శివరాత్రి సందర్భంగా ఇక్కడ 21రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరిగేవని ప్రతీతి. త్రేతాయుగంలో రావణబ్రహ్మ సోదరి అయిన ఏలె తపస్సు మేరకు ఈ గుట్టపై ఈశ్వరుడు ప్రత్యక్షమైనందునే.. ఏలేశ్వరం అనే పేరు వచ్చినట్లు ప్రచారంలో ఉంది. చరిత్రకు నిలువెత్తు సజీవ సాక్ష్యం అత్యంత అరుదైన కాత్యాయనీ సహిత మల్లికార్జున స్వామి ఆలయాలు కొలువై ఉన్న కొండ అది. చారిత్రక పూర్వయుగం నుంచి శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, పశ్చిమ చాళుక్యులు, కాకతీయులు వరకు ఘనమైన రాజ్యాల రాచరికపు ఆనవాళ్లకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిన గుట్టనాగార్జునసాగర్ జలాశయం మధ్యలో.. నాగార్జున కొండకు సమీపాన ఉన్న ఏకైక కొండ ఏలేశ్వరం. సాగర్ రిజర్వాయర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లను ఆహ్వానిస్తున్నట్లు నదీ ముఖంగా.. అత్యద్భుత ప్రకృతి సౌందర్యాన్ని కలిగిన రెండు శిఖరాలు కలిగి ఏకైక గుట్టగా విరాజిల్లుతోంది. గుట్ట పైన స్థానం లేక వేల ఏళ్ల క్రితం ఈ కొండ పాదాల చెంతనే నూటొక్క గుళ్లు.. ముక్కోటి దేవతల విగ్రహాలు, చెక్కిన కోటొక్క శిలలు ఉండేవని స్థానిక స్థల పురాణం చెప్తోంది. సాగర్ జలాశయ నిర్మాణానికి ముందు 1962 వరకు నిత్య పూజలు అందుకున్న ఇక్కడి కొండ.. ప్రాజెక్టు నిర్మాణంతో ఒంటరయ్యింది. ముంపునకు ముందు చేపట్టిన తవ్వకాల్లో ఏలేశ్వరం వద్ద లభించిన వందలాది చారిత్రక శాసనాలు, వేలకొలది దేవతా విగ్రహాలు ఇప్పటికీ పలు జిల్లాలతోపాటు హైదరాబాద్‌లోనూ పురావస్తు శాఖ మ్యూజియాల్లో కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వేళ ఏళ్లనాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

**-అత్యద్భుత ప్రకృతి ఒడిలో ఒదిగి ఉన్న ఏలేశ్వరం కొండ**

నేటి రెండు తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా మార్చిన సాగర్ ప్రాజెక్టు నిర్మాణం 60ఏళ్ల క్రితమే ప్రారంభం కాగా.. ఈ బృహత్ జలాశయం విస్తీర్ణం అంతా ఇంతా కాదు. వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 4మండలాల మేర కృష్ణా నీటి పరవళ్లను నందికొండ వద్ద బంధించిన నిర్మాణమే.. నేడు మనం చూస్తున్న నాగార్జున సాగరం. ఈ జలాశయం మధ్యలోనే అలనాటి బౌద్ధ విశ్వవిద్యాలయ ఆనవాళ్లు పొందుపర్చుకున్న నాగార్జున కొండ ఉన్న విషయం తెలిసిందే. కానీ దానికి కొద్ది దూరంలోనే అంతకంటే ఎక్కువ చారిత్రక నేపథ్యం, విస్తృతమైన ఆధ్యాత్మిక అనుబంధం కలిగిన ఏలేశ్వరం గుట్ట ఉందన్న సంగతి ఎవరికీ తెలియకపోవడమే విచారకరం.కాత్యాయనీ సహిత మల్లికార్జునస్వామి వార్ల ఆలయాలతో కూడిన ఏలేశ్వరం మల్లన్న గుట్ట.. సాగర్ ఆనకట్టకు సుమారు 10కిలోమీటర్ల దూరంలో ఉంది. చందంపేట మండలం బుగ్గతండా, పొగిళ్ల గ్రామాలకు సమాన దూరంలో ఉంటుంది. జలాశయంలో తొలిసారి నీటిని నింపిన నాటి నుంచి ఈ గుట్టకు రాకపోకలు బంద్ అయ్యాయి. నాగార్జున కొండలో బుద్ధుడు, నాగార్జునుడి ఆనవాళ్లను పొందుపరిచి పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చిన నాటి సమైక్య ప్రభుత్వాలు.. అంతకు మించిన చారిత్రక ప్రాముఖ్యతను.. వేల ఏళ్ల క్రితమే దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఏలేశ్వరాన్ని విస్మరించాయి.తమిళనాడులో రామేశ్వరం తరహాలో అరుదైన కాత్యాయనీదేవి సహిత మల్లికార్జునుడిగా ఇక్కడ ఈశ్వరుడు వెలిసినట్లు చెప్పుకుంటారు. ఇప్పటికీ గుట్టపైన దిగువన కాత్యాయనీదేవి ఆలయం, ఎగువన మల్లికార్జునుడి ఆలయాలు కాకతీయుల కాలంలో ఘనమైన పూజలు అందుకున్నట్లు ఏలేశ్వరంలో లభించిన అనేక శాసనాలు చెప్తున్నాయి. గణపతి దేవుడు సహా ఎందరో రాజులు ఇక్కడికి సమీపంలోని గ్రామాలకు గ్రామాలనే ఏలేశ్వర దేవుడికి పూజల నిమిత్తం ధారాదత్తం చేసినట్లు పలు శాసనాల్లో పేర్కొని ఉంది.

**-ఏటా రెండుసార్లు మాత్రమే లాంచీలు**

ఏలేశ్వరం గుట్టపైన సరిపడా స్థలం లేనందున కింద 101 ఆలయాలు.. ముక్కోటి దేవతల విగ్రహాలు చెక్కిన కోటొక్క శిలలు ఉండేవని చెప్తుంటారు. పురావస్తు శాఖ తవ్వకాల్లో లభించిన వేలాది విగ్రహాలు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. శ్రీశైలానికి సరైన రహదారి మార్గం లేక.. అక్కడికి వెళ్లలేని ఎక్కువ మంది భక్తులు ఏలేశ్వరంను సందర్శించేవారని.. అప్పట్లోనే దక్షిణ కాశీగా ఏలేశ్వరం ప్రసిద్ధి చెందిందని ముంపు గ్రామాల ప్రజలు నేటికీ చెప్పుకుంటుంటారు.ఇప్పటికీ మూల విరాట్ విగ్రహాలు ఏలేశ్వరం గుట్టపై ఉన్న ఆలయాల్లోనే ఉండగా.. ముంపు తర్వాత నాగార్జున సాగర్ హిల్‌కాలనీలోని సత్యనారాయణస్వామి గుడి పక్కన ఏలేశ్వరం మాధవస్వామి, కాత్యాయనీ దేవి నిర్మించారు. 1962 తర్వాత ఇక్కడి ఆలయాల్లో అన్ని పూజలు ఆగిపోగా.. ముంపు నిర్వాసిత గ్రామాలకు చెందిన కొందరు ఆసక్తితో 2006 నుంచి మళ్లీ ఇక్కడ వార్షిక ఉత్సవాలు చేపడుతున్నారు. ప్రతి ఏటా ఏకాదశి, శివరాత్రి సందర్భంగా రెండు, మూడు



రోజులపాటు ప్రత్యేకంగా లాంచీలు ఏర్పాటు చేయడంతో భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. కార్తీక పౌర్ణమి, శ్రావణ మాసంలోనూ లాంచీలు నడిపేందుకు అనుమతి లభించినా.. ప్రస్తుతం అవి చేపట్టడం లేదు. మిగిలిన సమయాల్లో మాత్రం ఇక్కడికి వెళ్లాలంటే ప్రత్యేకంగా అనుమతులు తీసుకుని..

**-ఆలయ విశిష్ట**

నాగార్జునసాగర్ జలాశయం మధ్యలోనికి కాత్యాయనీ ఏలేశ్వరస్వామిక్షేత్రం ఎంతో మహిమానిత్యం గలదని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో మహాశివరాత్రి రోజున ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. 1962కు ముందు ప్రతి ఏడాది తొలి ఏకదశి, మహాశివరాత్రి సందర్భంగా 21రోజులపాటు వైభవంగా ఉత్సావాలు జరిగేవని ప్రతీతి. ఇప్పటికి గుట్టపై కాత్యాయని దేవి ఆలయం, ఎగువన మల్లిఖార్జున ఆలయాలు కాకతీయుల కాలంలో ఘనమైన పూజలు అందుకున్నట్లు ఏలేశ్వరంలో లభించిన శాసనాల ద్వారా తెలుస్తుంది. గణపతి దేవుడితో సహా ఎందరో రాజులు ఇక్కడ సమీపంలోని గ్రామాలకు గ్రామాలనే ఏలేశ్వరస్వామికి పూజల నిమిత్తం భూములులను ధారధత్తం చేసినట్లు తెలుస్తుంది. ఇతిహాసయుగంలోనే ఏలేశ్వరస్వామి వెలసిననట్లు గ్రంధాల ద్వారా తెలుస్తుంది. కుశాద్వాజుని కుమారై “ఏల” తపస్సు చేసి శివసాక్షత్సరం పొందడం వల్లనే ఈ క్షేత్రం ఏలేశ్వరంగా పేరు గాచిందని శ్రీశైలం స్థల పురాణంలో ఉంది. ఏలేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో మాధవస్వామి, ఆంజనేయస్వామి, మలమ్మ, మాధవస్వామి ఆలయాలు ఉన్నాయి.కోర్కెలు తీర్చెదైవంగా భక్తుల నమ్మకం, హరిహర మల్లన్న, సంతన మల్లన్న, సాక్షిమల్లన్నగా కొలుస్తారు. ఈ క్షేత్రంలో 101 గుడి, కోటొక్క, శిలా, వేయికవ్వములు ఆడినట్లు పెద్దలు చెబుతారు. సంతానంలేని వారు నదిలో స్నానం చేసి నోటిలో నువ్వులు పెట్టుకుని కొండపై ఉన్న బండపై ఉమ్మితే ఎన్నినువ్వులు పూస్తే అంతమంది పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం. ఈ క్షేత్రం శ్రీ ఈశాన్య ద్వారంగా, దక్షిణకాశీగా పేరొందింది.పలనాటి బ్రహ్మనాయుడు యుద్ధం చేసి తలదాచుకోవడానికి ఇక్కడికి వచ్చాడనీ, అప్పుడు మొసలి బారిన పడినప్పుడు తన ప్రాణాల్ని కాపాడమని ఈశ్వరుని వేడుకుంటాడు. అప్పుడు ఈశ్వరుడు ప్రత్యేక్షమై మొసలి బారి నుంచి కాపాడాడు. ఆ కృతజ్ఞతతో ”పలనాటిబ్రహ్మనాయుడు” భక్తితో కొండ పైకి ఆలయం వరకు మెట్లు కట్టించాడని చరిత్ర చెబుతోంది.1962 వరకు ఇక్కడ ఉత్సవాలు జరిగేవని ఆలయ పూజారి చెప్పారు. కృష్ణానది పై నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించడం వల్ల ఈ ప్రాంతం జలాశయంలో మునిగి ఇక్కడ ఆలయాలు శిధిలావస్థలో ఉన్నాయని, 47 ఏళ్లుగా దూప దీప నైవేద్యాలకు నోచుకోలేదని, 2006నుంచి 12 ఏళ్లుగా మహాశివరాత్రికి ఉత్సవాలు జరుతున్నారని ఆయన తెలిపారు.

**-ఆలయం పురాణం..**

ఘనమైన గత కీర్తికి నిలువెత్తు సజీవ సాక్ష్యంగా నిలుస్తూ%ొ% సముద్రాన్నితలపించే జలాశయం మధ్యలో నిట్ట నిలువుగా నిలబడ్డ ఏలేశ్వరం ఖ్యాతి గొప్పది. ఏలేశ్వరస్వామిక్షేత్రం శతాబ్దలపాటు ఒక వెలుగువెలిగింది. దీనికి క్రీస్తు శకం మూడో శతాబ్దం నుంచి 18వ శతాబ్దం వరకు వేల ఏడ్ల చరిత్ర ఉంది. శాతవహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, రాష్ట్రకూటులు, వేములవాడ చాల్లుక్యులు, పలనాటి కథలతో కూడా ఏలేశ్వరానికి సంబంధం ఉంది. ఎందరెందరో మహామహులు ఏలేశ్వరంలో వెలిసిన కాత్యాయనీ సహిత మల్లికార్జునుడిని దర్శించి, ఉపాసించి తరించారు. పలువురు పీఠాధీపతులు ఇక్కడ మఠాలు, ఆలయాలు స్థాపించారు. పలువురు రాజులు అనేక మాన్యాలు సమర్పించుకున్నారు.

ఈ ఆలయానికి ఏటా 11 రోజులు తిరునాళ్ళు జరిగేది.

ఏలేశ్వరంలో వేదవేదాంగాలు అభ్యసించిన పండితులు ఉండేవారు. ఆలయంతో పాటే ఇక్కడ ఒక మహొన్నత విద్యాపీఠం వెలుగొందింది. ఇక్కడ వేదవేదాంగాలు, ఉపనిషత్తులు, షడ్దర్శనాలు, కావ్య నాటకలంకర వ్యాకరణ శాస్త్రాలు, వేదాంత, తత్వ, మీమాంస శాస్త్రాల భోధనలు జరిగాయి. ఆ ఫీఠం పరంపర వందల ఏండ్లు వర్ధిల్లింది. తర్వాత కాలంలో ఆ ప్రభ కోల్పోయినా గత చరిత్రకు తార్కాణంగా ఆ నిర్మాణాలు ఉండేవి.

ఏలేశ్వరం శైవక్షేత్రంగా తీర్థయత్ర స్థలిగా కొనసాగింది. నాగార్జునసాగర్ నిర్మాణం చేపట్టడంతో వందలాది గ్రామాలతో పాటు ఈ గ్రామం జలాశయంలో ముంపునకు గురైంది. సాగర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాక చాలా కాలం తర్వాతే ఇక్కడున్న కొద్దిపాటి చారిత్రక శిధిలాలను హైదరాబాద్, నల్లగొండ నిలువెత్తు రూపంగా .. సాగర్ మధ్యలో సజీవ సాక్షంగా దర్శినమిస్తుంది.

అయితే దాచినంత మాత్రాన చరిత్ర దాగిపోదు. ఎందుకంటే ఒక వైభవం తాలుకు వెలుగు ఆ ప్రాంతానికే పరిమితం కావు. జానపదాల్లో కావచ్చు, శిలా శాసనల్లో కావచ్చు. కవులు, పండితుల రచనల్లో కావచ్చు ఎక్కడో ఒక చోట నమోదయ్యో ఉంటాయి. ఏలేశ్వరం చరిత్ర కుడా అక్కడక్కడా కొన్ని రాజ్యాల చరిత్రలో నమోదైంది. పురాణనామ చంద్రికలో ఏలేశ్వరం మహాపద్యాయిని ప్రశంస ఉన్నది. బ్రిటిష్ పాలనలో ఇండియాకు సర్వేయార్ జనరల్ గా పనిచేసిన కల్నల్ కోలిన్ మెకంజీ బృందంలోని ఒకే తెలుగు ఉద్యోగి ఈ విశేషాలను తెలుసుకున్నారు. ఈ చరిత్రకు సంబంధించిన రాత ప్రతులను పరిశీలించారు. మెకంజీ మరణానంతరం 1830లో తను రాసిన దక్షిణ దేశ కవి పండితుల సృతుల గ్రంథంలో ఏలేశ్వరం విద్యాపీఠము చరిత్రను విపులంగా పేర్కొన్నారు. అలాగే వేములవాడ చాళుక్యులు వేయించిన విజయ, దాన శాసనాల్లో ఏలేశ్వరం వైభవాన్ని ప్రస్తావించారు.

**-పురావస్తు శాఖ పరిశోధనలు**

1961–62లో పురావస్తుశాఖ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ వహీద్ ఖాన్ ఆధ్వర్యంలో పురావస్తుశాఖ ఇక్కడ తవ్వకాలు జరిపింది. రోమన్ చక్రవర్తి సేప్తిమన్ సెర్వరస్‌కు చెందిన నాణేలతో పాటు అనేక విశేషాలు బయటపడ్డాయి. మహామండపలతో కూడిన పెద్ద స్నాన ఘట్టాలు, చైతాన్యాలు, స్థూపాలు, నాలుగు రకాల శ్మశానాలు, టెర్రకోట బొమ్మలు, ఇక్ష్వాకుల తర్వాత విష్ణుకుండినుల పాలనా మొదలైందని తెలిసింది. అంతకు ముందు ఇక్ష్వాకుల అనంతరం పల్లవులు పాలించారనే భావన ఉండేది. 1947లో మరోసారి పురావస్తు శాఖా ప్రస్తుత ఆలయ మండపానికి అభిముఖంగా.. జరిగిన తవకాల్లో చిన్న చిన్న ఆలయాలు నిర్మంచినట్లు అక్కడ పురాతన శాసనాల వల్ల తెలిసింది. కాగా సాగర నిర్మాణంలో వేలాది విగ్రహాలు దొరికినా కొన్నింటిని మాత్రమే హైదరాబాద్ గన్ ఫౌండ్రీలోని పురావస్తు మ్యూజియం, నల్లగొండ వద్ద పానగల్ మ్యూజియంలో ఈ గ్రామం నుంచి సేకరించిన కొన్ని శిల్పాలు, అవశేషాలు ఈ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచి ఉన్నాయి.

**-నాగార్జునసాగర్ నుండి ఏలేశ్వరం కొండకు లాంచీల ఏర్పాటు**

నాగార్జునసాగర్ నుండి జలాశయం మధ్యలో ఉన్న ఏలేశ్వరం కొండకు పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో నడిపే లాంచీలను మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫిబ్రవరి 25,26,27 తేదీన లాంచీలను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు టూరిజం శాఖ అధికారులు తెలిపారు. ఇందుకుగాను నాగార్జునకొండకు వెళ్లే లాంచీలను రద్దు చేసి ఏలేశ్వరం కొండకు ఏర్పాటు చేస్తున్నామని పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.150 టికెట్ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. శివరాత్రి రోజు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు లాంచీల రాకపోకలకు ప్రతి రెండు గంటలకొకసారి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలేశ్వంం మల్లయ్య గట్టు జాతర ఫిబ్రవరి , 24,25,26,తేదీల్లో నిర్వహిస్తున్నట్లు దేవాలయ పూర్వవైభవ వ్యవస్థాపక ఛైర్మన్ చంద్రవంక చిన్నరాములు తెలిపారు. మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు